చరమవాంఛ

[కథ]

శ్రీ అమరేంద్ర

రజని జగతిపై వ్యాపించే ప్రసుప్తి విభ్రాంతి లో, పాత్రలను సురతో నింపి, తమ వివిధ విన్యాసములతో మానవహృదయములను మంత్రించివేసే ఈనర్తకుల జీవిత నృత్యంలో ఏమహత్తర సత్యం నిబిడమై ఉంది? మనుజుల చేతనల నున్మత్త తాండవంచేయించే వీరి గాన్యముల మాటున, ఆహారహాముల అమరసంగీతమునకు అడుగు వేసేవారి అంతరాత్మల అద్భుతభంగిరులు కానరావా? స్వర్గమునను తమ గాత్రమాధురిలో మనుజుల పేదవు కందించే వీరిసంగీతంలో అంతర్వీలీనమై మానవ హృదయ మాలపించే విచిత్రభాగిణులు వినరావా?

* * *

మార్పుతో జగత్తుని క్షణక్షణమూ మంత్రించివేసే ఆ చంచలతమాటున తన అనంచలమైన శైలియని స్వరూపాన్ని దాచుకుంటుంది కాలం. ఒకనాడు అజ్ఞాతంగా కళాదేవత సాక్షాత్కారంకోసం కాలినడకతో దేశమంతా సంచరించిన చిత్రకారు డీనాడు రాజధానిలో, రాజాధిరాజుల ప్రోత్సాహంతో, సౌధాంతర్భాగాలలో, భావనతో ఆదర్శమైన రమణీయకళా స్వప్నజగత్తును నిర్మించుకుంటూ జీవితసిద్ధికొరకు కృషి చేస్తున్నాడు దేశదేశముల చిత్రకారులు వచ్చి అతనిని శరణు వేడుకున్నారు తమకు కళా భిక్ష నొసగ మని

ఒకనాడు ముదుసలివనిత ఒకతె అతని బౌధద్వారం తట్టింది. ద్వారపాలకులు ఆమె లీదరూపాన్ని చూచి భిక్షుకి అనుకుని కఠిన స్వరంతో ప్రశ్నించారు 'ఏం పనిమీద వచ్చావు?' ముదుసలి అన్నది 'అది మీకెవరికి చెప్పను మీ యజమానికే చెప్పుతాను' పాలకు లామె పిచ్చి దనుకుని ఏదో చెప్పి పంపించివేసేటందుకు 'బాబుగా లేదో వూరు వెళ్లారు ఎప్పుడు వస్తారో తెలియదు' అని చెప్పారు

ఆమె వెళ్లిపోయింది ప్రతిరోజూ వచ్చి 'బాబుగారు వున్నారా' అని అడిగేది నాకర్లు కారోజు పనిమీద వున్నారు వీలులేదనీ, సుస్తీగా వున్నారనీ, ఎన్నో కబుర్లు చెప్పి పంపించివేసేవాళ్లు కాని ప్రతిరోజూ ఒకే వేళకు వచ్చేది ముదుసలి, చేతిలో చినిగిన పట్టునుడ్డతో కట్టిన మూట ఏదో పుచ్చుకుని నోజూ వచ్చి తిరిగి పోయే ముదుసలిమీద జాలి కలిగి నాకర్లు కారోజీ విషయం యజమానికి తెలియజేయా లని కూడబుచుకొని వెళ్లి చెప్పారు

ఈ మాటలు విని చిత్రకారుడు విస్మితుడై కోపంతో 'ఇన్నాళ్లనుంచీ నా కెందుకు చెప్పలేదు?' అని కసిరాడు మర్నాడు ముదుసలి వచ్చేవేళకోసం కాచుకుని వుండి, రాగానే స్వయంగా వెళ్లి ఆహ్వానించి పౌధంలోకి తోడ్కొని వచ్చాడు ఒకనాటి తన నేదరికాన్ని స్మరించుకుని ఆమెని చూసి ఎంతో జాలిపడి భిక్షుకోసం వచ్చావా? అని ఎంతో దయతో ప్రశ్నించాడు

ఆమె ప్రత్యుత్తర మిచ్చింది తనకి ధనమూ, ధాన్యమూ అక్కరలే దని, నా కొక చిత్రం చిత్రించిపెట్టాలని అడిగింది ఆమె కోరిక విని చిత్రకారుడు చకితుడై, లోనికి రమ్మని ఆహ్వానించాడు ముదుసలి సౌధ ప్రాంగణంవరకు నడిచి నేల గ్రాలి తెచ్చిన మూట విప్ప నారంభించింది విప్పకుండగా చిత్రమైన సిల్కుగుడ్డలు చిత్రకారునికి కనిపించినవి ఎంతో విలువగల వలువ లవి ఒకనాడు నగరనటులు మోజుగా ధరించిన వలువ లవి వాడుకవల్ల కాలపు మార్పుల వలనా మాసి ముడుతలు పడినయ్ ఒకనాటి విభవాన్ని గుర్తుకు తెచ్చే చిహ్నా లవి!

ఆ ముదుసలి వణుకుతున్న చేతులతో మూట విప్పుతుండగా చిత్రకారుని మనోగగనంలో మరచినస్మృతి ఒకటి తళుక్కున మెరిసింది ఆ మెరు పొక వింతనెలుగై మరపుచీకటులని పటాపంచలు చేసింది అన్నిటినీ ముంచివేస్తూ పరుగులెత్తే కాలసాగరగర్భంలో కలిసిపోయిన గాథ అతని కళ్లముందు తేలి అడింది ఆ స్మరణమధురిమలో హృదయం పరవశమైపోతోంది

చిత్రకారునియౌవనదినా లవి కళాదేవత వెల్లివిరిసేతావు లన్నీ సంచరించే సమయమది ఆయాత్రలో ఒకనాడొక నిర్జన ప్రదేశం చేరుకున్నాడు చీకటి పడింది చుట్టూ కీచురాళ్లరుల్లుచునే శబ్దంతో కంపించిపోతున్న నిశ్శబ్దం ఎంత ప్రయత్నించినా మానవపదధ్వనియైనా వినరానితావది, ఎంత గాలించినా మానవచ్ఛాయయైనా కనరాని ప్రదేశ మది ఎదురుగా ఎత్తయినకొండ శిఖరమెక్కి చూస్తే ఎక్కడైనా నరసంచారం కనిపిస్తుందేమోనని, లేకుంటే నక్షత్రాలవెలుగులో ప్రకృతిఒడిలోనే ఒరిగి నిద్రపోదా మని నిశ్చయించుకుని కొండ ఎక్కి నలువైపూ పారజూచాడు దిగంచలాన వరుసగా సాగిపోయేందుకు సిద్ధంగా వున్న యేనుగుల వరుసలాగా, కొండలనీడలు మాత్రం కనిపించినయ్ ఎక్కడా నరసంచారం లేదు శేరు ఇంతలో దట్టమూతున్ననీడలలో తళుక్కున మెరిసిం దొక దీపపువెలుగు చిత్రకారుడికి ధైర్యవచ్చింది

తోటిమానవుని ఉనికిని చాటుతున్న ఆ మిణుకుమని వెలుగు చూడగానే

వెంటనే వెలుతురు వస్తున్న దెసకు గబగబ నడిచాడు ఆశ క్షణక్షణమూ అధికమైపోతున్నది చివరికి చేరా డొక కుటీరం చెంతకు

దాని తలుపుసందులలోంచి ప్రవర్తిస్తున్న వెలుగే అతనికి తానున్నతావు నిర్జనసీమ కాదని నొక్కి చెప్పి, ఇంతేదూరం నడిపించి తీసుకువచ్చింది

ఆతురతతో దబదబా తలుపుతట్టాడు

ఎన్నోసార్లు తట్టితేకాని లోపలినుంచి అలికిడి యేమీ వినబడలేదు కడకొకస్త్రీ కంఠం ప్రశ్నించటం వినిపించింది 'ఏంపనో' ఆకనబడని కలకంఠికంఠంలోని మాధుర్యమూ, ఆమెభావాలలోని సంస్కృతీ చూసి విస్మితుడయాడు చిత్రకారుడు తాను దోవతప్పినసంగతీ, తన కారాత్రి నీడలేనిసంగతీ, విన్నవించి దగ్గరలో ఏదైనా ఊరుంటే దోవచూపవలసిందని ప్రాధేయపడ్డాడు. లోపలినుంచి స్త్రీ ఎన్ని ప్రశ్నలో వేసింది. పరులు చరింపరాని ప్రదేశంలో వున్న తనయింటి కారో రావటాన్ని చూసి ఎంతో ఆశ్చర్యం, ఆదోవలేని తావుకు దోవతీయగలిగినందుకు ఆమెపొందే విస్మయం, ఆప్రశ్నల్లో కనిపించింది చిత్రకారుని ప్రత్యుత్తరాలలోని అమాయకత్వం ఆమెపం దేహా లన్నీ పారద్రోలింది తుదకు, 'క్షణం నిలు, వచ్చి తలుపు తీస్తాను' అన్నది ఆమె

తలుపు తీసి, చేతిదీపం పుచ్చుకొని తాను దానినీడలో నిలిచి, పరదేశిని ఆవెలుగులో పరికించి చూసి 'ర, గీళ్లు తీసుకొస్తా' నన్నది నీళ్లు తెచ్చియిచ్చింది. చిత్రకారుడు దాహంతో అవన్నీ ఒక్కగుక్కలో త్రాగివేసి సంతృప్తితో కృతజ్ఞతతో ఆస్త్రీకేసి చూచాడు దీపపువెలుగులో ఆమెరూపం దగదగ మెరిసింది ఆమూర్తిలోని సౌందర్యం చిత్రకారుని చకితుని చేసింది వసంతంలో అప్పుడే వికసించిన ప్రసూనంలా వున్నది ఆమె యౌవనశోభి ఇంతలో ఆమె కలకంఠం వినవచ్చింది 'ఈచీకటిలో ఎక్కడికి పోగలవు? నా కతిథులను సత్కరించి సామర్థ్యంలేదు ఏదో నా కున్నదే కొంచెం తిందువుగాని' లేచి వెళ్లిపండి తనకోసం ఉంచుకున్న ఆహారమే అతనికి తెచ్చిపెట్టింది ఆకలికి అల్లాడుతూన్న చిత్రకారుడా ఆహారాన్ని ఎంతో మక్కువతో భుజించి తృప్తుడయాడు కృతజ్ఞత వెల్లడించా లనుకుంటూండగానే ఆమె అన్నది 'ఎంత దూరంనుంచి వచ్చావో పాపం, ఆశయ్యమీద విశ్రమించు' చూచాడు చిత్రకారుడు కుటీరంలో ఒకే శయ్య వుండటం, తనకి శయ్యయిచ్చి ఆమె నేలమీద పరుండటం "ధరవాలేదు, నేనెక్కడైనా నిద్రపోగలను మీరు శయనించండి, నే నీచాపమీదనే మేను వాల్చుతాను' అన్నాడు ఆమె ఎంతో ఆదరంతో బతిమాలింది చిత్రకారుడు అంగీ వుండటంచేత నిద్రకు వాలుతూ ఆమెను 'మీ రింకా నిద్ర పోరా?' అని ప్రశ్నించాడు ఆమె అన్నది 'పోను, ఈరాత్రి నాకు చాలా పనిఉంది' ఇంకేమో ప్రసంగించబోయా మనుకునేసరికి నిద్రవచ్చి చిత్రకారుడి చైతన్యాన్ని మంత్రించివేసింది

నిద్రపోకముందే చిత్రకారు డా కుటీరాన్నంతనీ పరికించాడు పాత్రలన్నీ పరిశుభ్రంగా అమర్చివున్నయ్, ఇల్లంతా తీర్చి దిద్దివుంది ఒకమూల వొక వేటకమీద చిన్న అందమైన భువనేశ్వర మున్నది శిల్పంతో నిండిఉన్న దాని చిన్నితలుపులు తెరిచివున్నయ్ లోపల ప్రమిదలవెలుగులో ఒక చిత్తరు వుంది చిత్రకారుడు తెలుసుకోగలిగాడు, ఆమె ఏకారణంచేతనో ఏకాకిగ నున్నదని

సగంనిద్రలో చిత్రకారునికి మెలకువ వచ్చింది, ఎవరో కొట్టి లేపినట్లు కుటీరంలో ఏదో అలికిడి గబగబ అడుగులుపడుతున్న ధ్వని ఏకాంతంగావున్న కుటీరంలో కెవరైనా చోరులు చొరబడ్డారేమోనని, తన కంతటి ఆతిథ్యాన్నిచ్చిన యజమానురాలిని రక్షించవలసిన బాధ్యత తనమీద వున్నదని అనుకొని మెల్లిగా తలయెత్తి చూచాడు ఏమీ కనిపించలేదు, ధ్వని మాత్రం వినిపించింది మరింత స్పష్టంగా ఇప్పుడు కేవలం అడుగులు కాదు, అడుగులలో కలిసి గజ్జెల ఘలఘల విస్మితుడై పక్కమీద లేచి కూచుని దోమతెరకిటికిలోంచి కొంగిచూడాలని ప్రయత్నించాడు ఏమీ కనబడలేదు తెరతొలగించుకొని చూశాడు తనకళ్లని తానే నమ్మలేకపోయాడు విస్మయంతో దిగ్భ్రాంతిగొని అల్లానే చూస్తూ నిలిచిపోయాడు

ఏకాంతమైన కుటీరంలో, అర్ధరాత్రివేళ ఆ భువనేశ్వరంముందు ఏమి టివింత? ఆమె తత్పరురాలై నృత్యం చేస్తోంది ఆలాస్యం అతడిదివర కెక్కడా చూడలేదు ఆ విన్యాసాల ప్రావీణ్యం మేటినటుల తలతన్నుతూంది అతనికి అద్భుతం గొలుపుతున్నది ఆమెపారవశ్యం, ప్రాగల్భ్యం

కాని అతనికి నిస్సిగ్గు చేసింది తాను అనుర్యాదగా ప్రవర్తిస్తున్నానని నిద్రపోకుండా, ఆమెనృత్యం దొంగతనంగా చూస్తున్నందుకు తలవంపుగా వుంది ఆమెమాటలు జ్ఞప్తికి వచ్చినయ్ 'నేను నిద్రపోను చాలా పని ఉంది '

చిత్రకారుడు చాలా చిక్కులోపడ్డాడు తన నృత్యాన్ని అతిథికి ప్రదర్శింప దలచనేకాబా మె కాని తాను చోరునిలాగా, మర్యాద తెలియని అనాగరికునిలాగా తొంగిచూస్తూ వుండటం ఆమె చూస్తే క్షమిస్తుందా? కోపగిస్తుందా? తానే కారణం చెప్పి సమర్థించుకోవాలి?

ఇంతలో నర్తకి ఒక విన్యాసంలో తన వైపుకి చూస్తూన్న అతిథిని పరికించింది ఆ మెమాటులో అతనొక దొంగలాగా పట్టుబడ్డాడు ఆమె అతని కొతుక పీక్షణలలో చిక్కింది సిగ్గుతో మరుకణంలో నృత్యం అకస్మాత్తుగా ఆగిపోయింది చిత్రకారుడు తన్మయతలోంచి మేల్కొని తానున్న పరిస్థితి గమనించి ఆమెకడకు వచ్చి క్షమ వేడుకున్నాడు తనకు నిద్ర ఏవిధంగా మెలకువ వచ్చిందీ, చోరు లేమో రక్షణచేద్దామని తానెలా సంకల్పించిందీ తుదికి అర్ధరాత్రివేళ ఏకాంతంగా ఆమెచేస్తున్న నృత్యం చూసి తానెలా విస్మితుడైనదీ నివేదించి క్షమవేడుకున్నాడు

మొదట ఆమెకి కోపంవచ్చింది సమసిపోయి నవ్వువచ్చింది చిరునవ్వుతో వచ్చి అతనిశయ్యచెంత కూర్చొని అతనిని శయ్యమీద శయనింపుమని వేడుకూ ఇలా చెప్పనారంభించింది. వింటూంటే అతనికి గుర్తు వచ్చింది ఆమెపేరు తన చిన్నతనంలో అందరి నాలుకలచివరా ఆడుతూ వుండే దన్న సంగతి ఆదినాలలో ఆమెప్రసిద్ధి పరిమళంలాగా దశ దిశలూ వ్యాపించిందని ఇంతలో ఒకనాడు ఎవరికీ తెలియకుండా, కీర్తి మిన్నుముట్టుచున్న పర్వతనాల మధ్యలో ఎక్కడికో మాయమైపోయింది ఆతరువాత, కాలం అన్నిటినీ మరపించివేసే కాలం ఆమెస్మృతినీ, కీర్తినీకూడా మరుపు పరచివేసింది తన విస్మృతి తెరలమాటున

'నువ్వు నా నృత్యం చూసినంగుకోసంలేదు నాకు కాని అలసిన నీకు నిద్రాభంగం కలిగించినందుకు చింతగా ఉంది ఒంటరిగా నృత్యం చేస్తున్న నన్నుచూసి వెర్రి దాని ననుకున్నావుగదూ నీ మనస్సులో?'

ఆమె ప్రియతమునితో ప్రపంచపు అలసందడి విపరీతి ఒక ఏకాంతప్రదేశానికి వచ్చి చేరింది అతడు ధనికుడు కాడు, కాని ఆరూపం మరిపించే ప్రేమధనంతో తులతూగుతున్నాడు ఈశకుటిలజగత్తునుంచి మారంగా తొలగిపోయి తమవలపుకలలతో ఒక మధురజగతిని నిర్మించుకున్నాగ తమ పేదుడిసిలోనే స్వర్గంలోనైనా లభించని రమణీయతా, సుఖాన్ని నెలకొలిపారు ఎన్నివర్షాలో ఒరికై ఒకరు సర్వస్వాన్ని సమర్పణచేయ సంసిద్ధులై ఆ ఏకాంతకుటీరంలో బ్రతుకు నొకతీయనికలగా గడిపివేశారు

ఆమె నృత్యంచేస్తుంటే రెప్పవాల్పని తత్పరతతో పరికించటమే అతని సుఖానికి పరమావధి సంధ్యారాగాలు దిశలను రంజింపజేసేవరకు, ఆత డొక మధురమైనరాగం ఆలపించేవాడు ఆమె ఆమాధురిలో పరవశమైపోయి రెగ్యుల్లతవలె వివశవర్తన చేసేది కలలోనైనా అందని ఈసుఖాన్ని తరతరాల ఘోరభారంతో దుఃఖంతో క్రుంగిపోయే ఈనేల భరించగలదా?

వచ్చింది దారుణమైన శీతకాలం ఆమె తన ప్రాణాన్ని అర్పించియైనా అతని ప్రాణాన్ని కాపాడ లేకపోయింది ఆమె ప్రయాస అంతా నిష్ఫల మైపోయింది

భగ్నమైపోయింది స్వర్గంనుంచి నేలపైకి రాలిన ఆదిన్యస్వప్నం కాని ఆమె ప్రతిదినాంతమందూ తన దుఃఖాన్ని ప్రశాంతిలో అణచివేసి ప్రియతమునిప్రతిమముందు పరవశనర్తన చేస్తుంది ఆమెహృదయం చిరునవ్వుతో చిందులువేస్తుంది, తన నృత్యాన్ని ప్రియతముడు పూర్వపుపారవశ్యంతో, కౌతుకంతో పరికిస్తున్నా డన్న భావనతో

చిత్రకారుడు స్మృతిజగత్తులోంచి నేలల్కొని ఎదురుగా వున్న ముదుసలికేసి చూశాడు ఏదీ ఆయౌవనప్రాభవం? ఎక్కడ ఆమరపురానిశోభ? వెనువెంటనే ఆమె పాదాలకు మోకరిల్లాడు చిత్రకారుడు ఆమె ఎకిరురా లైపోయింది చిత్రకారుడు విన్నవించాడు "క్షమించు నన్ను, క్షణకాలం మరువుతో చిక్కినందుకు ఎన్నివర్షాలో గడిచిపోయినయ్ నిన్ను చూసి ఆరేయి నాకు మరచిపోలేని ఆతిథ్యమిచ్చావు ఇప్పుడు గుర్తు కొచ్చింది నీకథ"

ఆమె స్తబ్ధించిపోయింది ఎన్ని కష్టాల, గుణభాల భారంతోనో ఆమెస్మృతి చెదిరిపోయింది కాని చిత్రకారు డెంతో వినయంతో గడిచిన విషయా లన్నీ గుర్తు చేశాడు కడకు ఆమె ఆనందంతో కంపిస్తూ అన్నది "మీరు నా పేదగుడిసెని పావనం చేసినపుడు నా రూపం వేరు ఈరూపం వేరు కాని బుద్ధదేవుని కృపకాదూ మీరు నన్ను గుర్తించేం?"

మిగిలినకథ అంతా స్పష్టంగా చెప్పివేసింది కాలం గడచినకొద్దీ పేదరికం మిస్కటమై, మునుపటికుటీరాన్ని అమ్మి కేరాజధానికి చేరింది కాని ఒకనాడు తన పేరుతో మోగిపోయిన రాజధానిలో ఈనాడు పలకరించేవాళ్లెవరూ లేరు కాలపుకఠోరత కామె ఎంతో వగచింగి ఇంకో విషయం అంతకన్నా కల్యాంలాగా బాధిస్తున్న దామెముదుసలిమనసును ఈ జరాభారంతో తన ప్రియతముని ప్రతిమముందు నృత్యం చేయు టెట్లు? వేయి దేవతలికి మ్రొక్కింది ఏమైనా ఉపాయం చూపుమని చివరికి నిశ్చయించుకుంది, నర్తకి నీమంలో నృత్యవిన్యాసంతో చిత్రించిన తన చిత్తరు వొకటి తన ప్రియతముని మ్రోల ప్రేమాడగట్టవలెనని సాధారణప్రతిభ చాలదని, ప్రసిద్ధుడైన ఈ చిత్రకారునికడకు వచ్చింగి అతిన్ని ప్రార్థించేందుకు తన నృత్యపువలువలనికూడా తెచ్చింది, చిత్రించేటప్పుడు ధరించేందుకు

అంతా అనుకంపతో విని చిత్రకారు డన్నాడు 'ఓ అంతకన్నానా?' అని నర్తకి దీనస్వరంతో అన్నది 'కాని ఎంతో చింతగా వున్నది మీకృషికి మారుగ నేనేమి ఇవ్వగలను? ఈ నర్తకి దుస్తులే నాసున్న ధనమంతా దానినే మీకు కృతజ్ఞతతో అర్పించుకుంటాను?' చిత్రకారుడు కరుణస్వరంతో 'అవిషయమే మీరు చింతించవద్దు' నాటి బుంలో తృణభాగమైనా తీర్చుకునేందుకు అవకాశం వచ్చినందుకు పరమానందంగా వుంది నాకు!'

ఆమె అన్నది "క్షమించండి ఇంకొక వినతి చిత్తరువులో నా ప్రస్తుతరూపం వద్దు, నాజీవనవసంతంలో, నాకు మీరు చూచిన యౌవనశోభతో చిత్రించాలి" చిత్రకారునికి మోకరిల్లి నమస్కరించింది చిత్రకారు డన్నాడు "నాటిసౌందర్యం ఎన్నటికీ మరిపురానిది" ముదుసలిముఖప్రదీప్తమైంది మోదంతో 'నా ప్రార్థనలన్నీ ఫలించినయ్ బాబూ నన్ను మళ్లీ యౌవనిని చేయండి మీప్రజ్ఞతో స్వర్గంలోవున్న ప్రియతముడు సంతసించి నా నృత్యం చేయ లేమిని క్షమిస్తాడు తన ఆత్మతో నా సౌందర్యాన్ని అవలోకించి ఆనందిస్తాడు' అన్నది తన్మయతతో

పరిసమాప్తమైంది చిత్తరువు కాముగు సలిదా యిదే? ఏమి, చిత్రకారుని సౌందర్యస్వప్నము లన్నియు మూర్తీభవించిన శోభి యేమో?

తారల కాంతుల వెలుగు నయనములతో లతావితానముల ఆర్ద్రతముతో ఎవరీ అప్సరో కనులు మిరుమిటుగొలుపు నర్తకి వలువలలో ఎవరీ సౌదామినీకాంతిని?

చిత్రకారుని ప్రతిభ ముదుసలిలో పోయిన యౌవనమును మరల నుదయింపజేసింది సిల్కుమీద చిత్రించిన ఆ చిత్రాన్ని ముదుసలిచేతుల కందించాడు ఆమె ఆనందంతో సంచలించినది ధనంకూడా ఇవ్వబోయాడు కాని ముదుసలి వద్దని వారించి కంపిస్తున్న కంఠంతో అన్నది నీళ్లునిండిన కళ్లతో "నా కికేమీ అవసరం లేదు. ఈ చిత్రమే నాచరమవాంఛ అనీ ఫలించినది. ఇకనా కేకోరికా లేదు నాకిక బుద్ధదేవుని మార్గమే అవలంబము కాని బుణాం నే నెలా తీర్చుకోగలను? ఈవలువలు స్వీకరించి నన్ను మన్నించండి, మీ అపారమైన కృపకు..."

ఏమీ స్వీకరించనని చిత్రకారుడు గట్టిగా చెప్పాడు 'నేను మీకేమీ చేశానుగ్ నాటి తీరనిబుణంలో తృణమైనా తీర్చలేదు. నీ ఆనందంకోసం స్వీకరిసా నీవలువలని. ఆరేయి నాకడ లేశమైనా స్వీకరించకుండా నీవు నా కిచ్చిన ఆతిథ్యాన్ని సౌఖ్యాన్ని, నాటి మధురమైన స్మృతులను నిరంతరం నామనసులో నర్తనచేయించేందుకు కాని నీఉనికి యేదో చెప్పవూ? వచ్చి చిత్తరువుని ప్రతిష్ఠించినతావున చూసి ధన్యుడ నౌతా.

ఎన్నో నెపాలతో తన ఉనికి చెప్పకుండా, అది చిత్రకారునివంటివాళ్లు చూడరాని దనీ, క్షుద్ర మనీ, చెప్పి సాష్టాంగపడి మళ్లీమళ్లీ నమస్కరించి వెళ్లిపోయింది ఆనందబాష్పాలతో

చిత్రకారుడు శిష్యుడి నొకణ్ణి పిలిచి ఆమెకి తెలియకుండా వెనకాలగా వెళ్లి ఆమె నివాసాన్ని కనిపెట్టిరమ్మని పంపాడు శిష్యుడెంతోసేపైనాక తిరిగివచ్చి "గురువుగారూ! ఆమెవెంట వెళ్లాను ఊరిబైట సేగర్లులని భధించేతావున నదిఒడ్డున ఆమె పాడుగుడిసె మనుషు లెవరూ ఉండలేరు తావది"

చిత్రకారుడు "అయినా నన్నక్కడికి తీసికెళ్లు నేను జీవించివుండగా ఆమెకి లేమి లేదు"

ఊరు మాటుమణిగాక గురువూ శిష్యుడూ ఊరుదాటి, నదిదొడ్డుకి, గుడిసెచేరుకుని వచ్చి చేరారు

గుడిసెకు ఒకటే తలుపు, మూసి ఉంది. చిత్రకారుడు ఎన్నోసార్లు తట్టాడు కాని లోపల చలన మేమీ లేదు చివరికి వెనుపలి నుంచి తలుపు తెరచారు ఓరగా తెరిచి పిలిచాడు ఎవరూ పలుకలేదు లోపలికి అడుగు వేశాడు. వెంటనే మనసులో తన చిన్నతనంలో ఆనర్తకిఇంటిలోపలు తిట్టిన తెరకు తళుక్కున మెరిసింది

ఒంటరిగ మెల్లిగా ఇంట ప్రవేశించి పరికించాడు ఆ స్త్రీ చినిగిన వలువతో నిద్రపోతున్నట్లు నేలవ్రాలివుంది ఎన్నిసంవత్సరాల మునుపో ఆరాత్రి తానుచూచిన ప్రతిమని గుర్తించాడు నాటిలాగే నేడూ బరచిన్నదీపం వెలుగుతోంది దానిముందు, ఎదురుగా ప్రతిమకు సూటిగా తాను చిత్రించిన చిత్తరువు వ్రేలాడుతోంది ఆ ఒంటరి గుడిసెలో వృద్ధబౌద్ధభిక్షుణి వలువలూ, దండెమూ, కక్షుపాలా తప్ప మరేమీ లేవు.

కాని వీనిని చేసిన గమనించలేదు చిత్రకారుడు. ఆ నిద్రితను మేల్కొలిపి ఆనందింపజేయవలె నని పూర్వ పులకితగాత్రం తో రెండు మూడుమార్లు పిలిచాడు.

ఆకస్మికంగా గ్రహించాడు ప్రాణ మామెను వీడిపోయిందని కాని ఆమెవదనం చూసి చకితుడైపోయాడు ఆ ముఖంలో జరాదికారం యేదీ? ఆమె జీవనవసంతం నాటి యౌవన శోభయే నేటికళేబరంలో ఆ విరళవించి ప్రభవించిందా?

కాలమూ, దుఃఖమూ గీచిన వికృతరేఖలన్నీ, ఏమహాత్తరచిత్రకారుని హస్తమహత్త్వమునకో మాయమైపోయి, జరామృత్యువుల చీకటులకు మాయని చిర నవయౌవన కాంతుల చిన్నము దరహాస మామె వదన మండలమున ఉదయించింది!

(ఒక జపాన్ కథ ననుసరించి)

నా కవితానుభవాలు

(5-వ పేజీ తరువాయి)

జంటకవుల కంత ఇద్దరం కలిసి రచించినవి దరిదాపు ఒక పుస్తకం ఉంటాయి 'మారు కవిత' ఆశీర్షికలో రెండుముచ్చుముక్కలు:

నరశింగరావు రచన

'జానకి మరోక్కుమ్ వడకు చిన్నాణ మతకు
ఎంతో మెత్తనా వలిపట్టు ఏకు నేను
తీగె సాగకు పూర్వ దేదీప్యమాన
మంజు మోహన సూత్రంబు మారు కవిత'

నారచన

'మోహముల ముద్ద నరుతొలి ముద్దతండు
లున తడిబుగ్గ స్పిగ్ధ గుంబి నేను
మదిని జల్లను సుఖ మెల్ల మాగుకవిత
మిణుగురులు

కొంతకాలానికి నరశింగరావూ నేనూ విడిపోవలసిన రోజొచ్చాయి అతికష్టం మీద విడిపోయాం, జీవితంలో కష్టాలు, విషాదచ్ఛాయలు అలముకొంటున్నాయి. నాన్నగారి ప్రాపర్టీను తగ్గిపోవడం, మయసభలాంటి ఇల్లు అమ్మివేయడం ఇంద్రభవనం లాంటి భూమి!

భార్యకుఉన్మాదం-అంచేత విసర్జింపం! ప్రేమించినపిల్ల డాక్టరుపరీక్షపాసై చచ్చిపోవటం జీవితంలో నిరాశ, బడిబాలవలం బంధువులైనారు కృష్ణశాస్త్రిగారి రచనలు మరిచిపోయిన స్నేహితుల్లా కనిపించాయి.

'తారలే లేని ఈ అంధకారనిశన
మిణుగురులపాట కవిగీత మేళవించు'

బాధలు భరించలేక మృత్యువును కరిద్దామని సిద్ధపడ్డా కాని, సాహసం లేకపోయింది

'మిణుగురై పయనింతును
బ్రతుకులో చీకటుల వెలిగింతును'

'స్రుతివిచ్ఛుతామనీ స్రోతస్వినిగాన
ఈమిణుగురులపాట ఏయెడనోసమా'

శరీరం నాదే ఐనా ఒకరిదుస్తులు ధరించటమంటి నన్నునే తెలుసులేకపోయా. లోకం ఎందించింది సహాయనతత్వాన్ని ప్రక్కకు నెట్ట, రాష్ట్రపక్షి కవిత్వాన్ని ఊరవతలికి నెట్ట కవిత్వంలో నగ్నశోభతో యదార్థవాదినై యశోవీధులోకి కాలు పెట్టే రోజులొచ్చాయి

'రేయిముసుగు పుడమికొసగి
దివసావసానకౌషజ్వాలల్లో
కాలం సహగమనం చేసింది!'

రుధిరజ్యోతి:

ఒకనాడు శ్రీ శ్రీ 'మహాప్రస్థానం'లో శివతాండవం చేస్తానన్నాడు హస్తవిన్యాసాలకు, పదభంగిమాలకు అనువైన పాటలు నన్ను పాడమన్నాడు నృత్యం ప్రారంభమైంది నేను 'అగ్ని వీణ' మీటుతూ 'సామిధేనీ' పాడుతున్నాను ఆది శంకరుని నొంగనిత్రనో పిడకలలు, శేషుడే బుసకొట్టి నన్నుని కరిచే ప్రయత్నం, విరించి చేతిలో విపంచికలతోనాయి టీపాయ్‌లో ధూకం పం, చైనాలో యుద్ధం. 'వృత్యమాపుతా' నన్నాడు 'వద్దు, ఇప్పుడే మరో ప్రపంచం గోచరిస్తున్నా'దన్నాను అయితే ఈపీనుగు పెంటల వెలుగుకు చాలదన్నాడు. అప్పుడు నా హృదయంలో నెత్తురు తీసి, నా అరచేతినే ప్రమిదగా, నాజీవనాన్నే వత్తిగా 'కపాలమోక్షం' చేయించి శివునకు భిక్షాపాత్రికనొసంగిన చనువున ఫాలలోచనుని ప్రార్థించా, తనకంటిమంటచే దీపారాధన చెయ్యమని 'వల్లె'యని ప్రేతపతి మూడో కన్నువిప్పాడు హృదయక్ ప్రత్యక్షమయ్యాడు జ్యోతి వెలుగిలేదు కారణపేమన్నా అందుకు కంటేకాలుడు 'దీనికి గాలి అవసరం, అంటే సాధారణ సదాగతికాదు. నీదేశంలో ఉరికొయ్యల వద్ద దేశంకోసం ప్రాణాల్పించినవారి జీవానిలమన్నాడు కష్టపడి మార్చాను గాలి దీపం భద్రంగుంది. భూనభోంతరాళాలు బొబ్బరిల్లాయి కలకత్తా కాళీనాలుక నల్లబడింది తండ్రిగాడి మూడోకన్నే చెదిరింది పార్వతి దీర్ఘధమ్మిల్లముండి మల్లెలూలు జలజలరాలి పాతాళమునకు దిగి బలిచక్రవర్తి ఆనందాశ్రువులై ఉలూచి పడకగదిలో శృంగారదీపా న్నార్పినాయి కొంతకాలానికి లోకానికి ప్రళయం వస్తుంది అప్పుడు నా రుధిరజ్యోతి, కార్తికమాసాంతాన తల్లిగారి రూపాన చెరువులో అరటికొప్పులో ఆవు నేతిదీపంలా వెలుగుతూ ఉంటుంది కాలాం తాన్నే దానికి కాంతి హెచ్చుతుంది.

మృత్యుకారణం
మొరటు ఆయుధ ప్రయోగం...

ఉమిడి పోసే తర్పిణు వగయిరాదు మొక్కలా చెడ ఉంచా వాసనుచేయడము చాలా ముఖ్యమైన విషయం. ఉమిడ పోసే వాత మూలనున్న మర్రంను చిసీ. సుత్తి ప్రయోగంతో బలాత్కారంగా తెరవనందువల్ల పీపాలు అడుగా ఉపయోగింప పీలులేనంతగా పాడౌతూవున్నవి.

మిగుపుకొని పోయిన మూతను తెరచుటలో కొంత పోపిక. జాగ్రత్త చూపరము యుద్ధ ధ్యాన్నానికి సహకారము చేయడమే పెరుంది. పెట్రోలియం సరకులు దేశంయొక్క పారిశ్రామిక జీవనానికి యెంత ముఖ్యమో, విజయవంతముగా యుద్ధం సాగినడానికి కూడా అంత ముఖ్యం. ఆ పెట్రోలియం సరకుల పరవరాను పీపాలు పగయ్యారాదు చాలా ముఖ్యము.

చమురు పీపాలు చాలాతక్కువ
వాటిని జాగ్రత్తగా చూడండి

కార్మికులను అతి శీఘ్రముగా పాడు చేయండి ★ బర్మా-షెల్ ప్రకటన

BSGK-60TG.

ఢిల్లీలో ముచ్చట్లు

(5-వ పేజీ తరువాయి)

ఇన్ని సౌకర్యాలు ఉండడంవల్ల నే, యుద్ధాలు ఎక్కువై కలకత్తాలో భోజనం లేని జనాన్ని మృత్యు దేవత భోజనం చేస్తూంది కాని, ఇన్ని సౌకర్యాలు ఉండడంవల్ల నే వైశ్రాయ్ ప్రభుత్వం నేడు 12 లక్షల డాలర్లు బెంగాలు రాష్ట్రంలోని క్షుధార్తులకు సహాయంగా పంపిస్తానని వాగ్దానం చేసింది.

వారికి మనం చేసిన సహాయం ఏమిటి? వారెవరు? మనమెవరు? మానవ సోదరత్వం అంటే ఇదే మనకూ వారికీ బంధుత్వం అంటే ఇదే మనకూ వారికీ బంధుత్వం ఏదో కొంత పూర్వజన్మ ఋణానుబంధం లేకపోతే వారి తాలూకు 12 లక్షల డాలర్లు మనకెందుకు సంక్రమిస్తాయి వారి దేశంలో బౌద్ధమతం మనదేశంలో పుట్టిందే. కిన్నరులు, కింపురుషులు పిల్లలా కించిత్తు వక్షులు అనగా పొట్టివాళ్లు. యక్షులు గంధర్వులు పిల్లందరూ మన హిమాలయ పర్వతాలకు ఎగువన ఉండేవారు అక్కడినుంచి యక్షుడొకడు పూర్వం భారతదేశంలో ఉన్న తన ప్రియురాలికి మేఘునిద్వారా మేఘసందేశం పంపించాడు కుబేరుడు అఖండైశ్వర్యంతో తులతూగిన యక్షుడు ఈయక్షులు మనదేశంలోకి చాలాసార్లువచ్చి వ్యాపారంచేసి డబ్బుగడించారేమో. మన పురాణపురుషులు ఎవరైనా గొప్ప పుణ్యకార్యాలు చేసినప్పుడు కిన్నరులు గంధర్వులు దేవతలువచ్చి ఆడి